క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతుడు అక్కాబత్తుల లక్ష్మణ్ (26)

పోలవరం రూరల్: పోలవరం పంచాయతీ పరిధిలోని యడ్లగూడెం గ్రామానికి చెందిన అక్కాబత్తుల లక్ష్మణ్(26) అనే యువకుడు ఆరికిరేవుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు. శుక్రవారం ఉదయం పోలవరంలో ఇంటి వద్ద నుంచి బయలుదేరి బుల్లెట్‌పై రాజమండ్రి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఆరికిరేవుల వద్ద బైక్‌ను ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో లక్ష్మణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు, మిత్రులు హుటాహుటిన కొవ్వూరు ఆసుపత్రికి చేరుకున్నారు. లక్ష్మణ్ పోలవరంలో ఓ ప్రైవేట్ పార్శిల్ సరీ్వసులో పనిచేస్తున్నాడు. కుటుంబం ఇతని సంపాదనపై ఆధారపడింది. ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి విగతజీవుడిగా మారడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

శ్రీవారి కొండపై బైక్ చోరీ

ద్వారకాతిరుమల: శ్రీవారి కొండపై ఒక భక్తుడి బైక్ శుక్రవారం చోరీకి గురైంది. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై టి.సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం.. పోడూరు మండలం కవిటం గ్రామానికి చెందిన ఆకెళ్ల సతీష్ తన బైక్‌పై ద్వారకాతిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నాడు. అనంతరం వకుళమాత అన్నదాన భవనం వద్ద బైక్‌ను పార్క్ చేసి, భోజనానికి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదు. చుట్టుపక్కల వెదికినా ఫలితం లేదు. దాంతో వాహనం చోరీకి గురైనట్టు తెలుసుకున్న సతీష్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రాష్ట్రంలో ప్రజలు మెచ్చే పాలన


లక్ష్మీపురంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలు మెచ్చే పాలన చేస్తోందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం రాజానగరం సచివాలయం పరిధిలోని నాగన్నగూడెం, రెడ్డిగూడెం, మొద్దప్పగూడెం, కొవ్వాడ గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బాలరాజు ఇంటింటికీ తిరిగి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల అమలు తీరే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు నిదర్శనమని చెప్పారు. పార్టీలు, రాజకీయాలు, ప్రాంతాలు, కులాలు, మతాలకు సంబంధం లేకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం జగన్ చిత్తశుద్ధితో పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరు చేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని చెప్పారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాల అమలులో మన రాష్ట్రానికి దేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారినీ ఆర్థికంగా సీఎం జగన్ ఆదుకుంటున్నారని చెప్పారు. జోరు వానను సైతం లెక్క చేయకుండా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, సర్పంచ్ కుంజా దుర్గమ్మ, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, ఎంపీటీసీ కొవ్వాసి వరలక్ష్మి, పార్టీ నాయకులు అల్లూరి రత్నాజీ రావు, ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, కుంజా ప్రసాద్, ములగల నాగేశ్వరావు, రమణ, నాగు, రమణ కోటి, కపిలవాయి హరి సూర్యనారాయణ, సందీప్, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, మడకం రామలక్ష్మి, చోడెం గంగాదేవి, పెడకం విజయలక్ష్మి, తాతి సీత, రవ్వా చంద్రకళ, పొడియం లక్ష్మి, కుంజా వెంకటేశ్వరరావు, బన్నే బుచ్చిరాజు, మాల్చి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి కొండపై ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్


శ్రీవారి కొండపైన చెక్ పాయింట్లను పరిశీలిస్తున్న అధికారులు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల వినియోగం నిషేధంపై వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్, దేవదాయశాఖ అధికారులు సంయుక్తంగా శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. క్షేత్రాన్ని స్మోక్ ఫ్రీ జోన్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు సంకల్పించారు. అందులో భాగంగా ఆలయ పరిసరాల్లోని పలు దుకాణాలను అధికారుల బృందం తనిఖీ చేసి, పొగాకు ఉత్పత్తులు ఏవైనా అమ్మితే చట్టపరమైన చర్యలు చేపడతామని వ్యాపారులను హెచ్చరించారు. అలాగే చెక్ పాయింట్స్‌ను సందర్శించి అక్కడ టొబాకో కాల్చిన అనవాళ్లు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. అనంతరం ఆలయ సిబ్బందికి పలు సూచనలు, సలహాలనిచ్చారు. కార్యక్రమంలో డీసీఎం ఎస్.వెంకట్, గణేష్, ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు, వాసు తదితరులున్నారు.

శ్రీవారి క్షేత్రానికి చేరుకున్న ప్రదక్షిణ పాదయాత్ర

ద్వారకాతిరుమల: తిరుమల తిరుపతి నుంచి శ్రీవారి పాదాలతో కాకినాడకు ప్రదక్షిణ పాదయాత్రగా వెళుతున్న భోగిగణపతి పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు స్వామి శుక్రవారం ద్వారకాతిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అందించిన స్వామివారి పాదాలకు చినవెంకన్న ఆలయ ఆవరణలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరిగి రాజమండ్రికి పయనమయ్యారు. ఈ సందర్భంగా రమణరాజు స్వామి మాట్లాడుతూ కాకినాడ స్వయంభూ భోగిగణపతికి కవచ యజ్ఞం చేపట్టిన కార్యాచరణలో భాగంగా తిరుమల తిరుపతికి వెళ్లి, స్వామివారి పాదాలతో తిరిగి వస్తున్నట్టు తెలిపారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞాన సహితంగా పీఠం నిర్వహణ జరుగుతుందన్నారు. శ్రీవారి పాదాల ప్రతిష్ఠాపన, కోల సంబరం, నిత్యాన్నదాన కార్యక్రమాలు రాబోయే శ్రీదేవి నవరాత్రుల్లో జరుగుతాయన్నారు. 161 రోజుల గోవింద దీక్షలో 38వ రోజు పాదయాత్ర జరుగుతోందని తెలిపారు. ఈ యాత్ర ద్వారపూడి, బిక్కవోలు, పెద్దాపురం మీదుగా కాకినాడకు చేరుతుందన్నారు.

లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

కశింకోట: అనకాపల్లి జిల్లా కశింకోట ఆర్‌ఈసీఎస్ ప్రధాన కార్యాలయం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు మహిళలు, మరో ప్రయాణికుడు, బస్సు డ్రైవర్ ఉన్నారు. ఎస్ఐ ఎ.ఆదినారాయణరెడ్డి వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు విశాఖపట్నం వస్తోంది. ఈ క్రమంలో స్థానిక ఆర్‌ఈసీఎస్ ప్రధాన కార్యాలయం వద్ద ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి వచ్చి ఢీకొంది. దీంతో అదుపు తప్పి రోడ్డు పక్కనున్న పల్లపు ప్రాంతంలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం అంటిపేట గ్రామానికి చెందిన బక్కు గౌరీశ్వరి, విజయనగరం జిల్లా మెంటాడ మండలం పెదసామాలపల్లి గ్రామానికి చెందిన జరజాపు సావిత్రి, జంగారెడ్డిగూడెంకు చెందిన కేతిరెడ్డి సత్యనారాయణ గాయపడ్డారు. జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో డ్రైవర్ బుక్కా శ్రీనివాసరావు బస్సు కేబిన్‌లో చిక్కుకోవడంతో స్థానికులు బయటకు తీశారు. క్షతగాత్రులను హైవే పోలీసుల సహాయంతో అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. సురక్షితంగా బయటపడిన 26 మందిని వేరే బస్సులో గమ్యాలకు తరలించారు. బస్సు ముందు భాగం దెబ్బతింది. అద్దాలు పూర్తిగా పగిలిపోయాయి. దాన్ని క్రేన్ సహాయంతో స్థానిక ఆర్టీసీ బస్సు స్టేషన్‌కు తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

భోగోలులో పైప్‌లైన్ పనులు ప్రారంభం

లింగపాలెం: మండలంలోని భోగోలు గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టే మంచినీటి పైప్‌లైన్ పనులకు గ్రామ సర్పంచ్ తాడేపల్లి శాంతారావు, వైఎస్సార్‌సీపీ నేత ఇనుగంటి సతీష్ బాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఏలూరు ఎంపీ నిధులు రూ.8 లక్షలు, డిస్ట్రిక్ మైన్స్ ఫండ్స్ రూ.5 లక్షలతో భోగోలు శివారు రాయన్నపాలెంకు 2,250 మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటుచేయనున్నట్టు సర్పంచ్ శాంతారావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ పూర్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

లిడ్ క్యాప్ డైరెక్టర్ సందీప్‌కు సత్కారం

లింగపాలెం: స్టేట్ లిడ్ క్యాప్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సొంగా సందీప్‌ను శుక్రవారం ధర్మాజీగూడెంలో ఎస్సీ, బీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ముల్లపూడి సుమన్, యేసురత్నం మాట్లాడుతూ సందీప్ కరోనా సమయంలో స్వచ్ఛందంగా ప్రజలకు ఎన్నోసేవా కార్యక్రమాలు చేయటంతోపాటు వైఎస్సార్ సీపీకి చేసిన సేవలను గుర్తించి సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి లిడ్ క్యాప్ డైరెక్టర్ పదవిని ఇవ్వడం అభినందనీయమన్నారు. సందీప్ మరన్ని పదవులను అధరోహించాలని ఆకాంక్షించారు. లిడ్ క్యాప్ డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, బీసీ నాయకులు లక్కపాం సంటిబాబు, టి.మధు, ఎస్ స్టాలిన్, కె.నాగేంద్రరావు, పంతం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు లింగపాలెంలో వైఎస్ జయంతి వేడుకలు

లింగపాలెం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా లింగపాలెంలో శనివారం ఉదయం రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జయంతి వేడుక నిర్వహిస్తామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొఠారి మోహనరావు తెలిపారు. ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా హాజరవుతారని, పార్టీ శ్రేణులు, అభిమానులంతా విజయవంతం చేయాలని ఈయన కోరారు.

నేడు ప్రారంభోత్సవాలు

ఎంపీ కోటగిరి శ్రీధర్ నిధులతో లింగపాలెం మండలంలో చేపట్టిన కొత్తపల్లి వెళ్లే మార్గంలో వంతెన, తోచలకరాయుడుపాలెంలో పాలవాగు చెక్ డ్యామ్‌లను ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రారంభించనున్నట్టు మోహనరావు తెలిపారు. పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొనాలని మోహనరావు కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ కోరుకొండ సైనిక్ స్కూల్ నవోదయ ఎంట్రన్స్ కోచింగ్ నాగార్జున అకాడమి, ఏలూరు. సంప్ర: 9246662706 [P- 1167056]

Real Estate

PLOT FOR SALE

■ ఏలూరు ఎస్. ఆర్. పేట మోర్ మార్కెట్ దగ్గరలో 207చ॥గ॥ స్థలం తూర్పు ఫేసింగ్ అమ్మకంనకు కలదు. సంప్ర: 99666 25349 [P-937]

LAND FOR SALE

■ అతి తక్కువ పెట్టుబడి ఆదాయం పెద్ద మొత్తంలో నవ్యసాయి ప్రాజెక్ట్స్ ప్రై.లి., ఎర్రచందనం వ్యవసాయ క్షేత్రం ISO 9001:2015 సర్టిఫైడ్ గజం రూ.749/- మాత్రమే. సెం.భూమి రూ.30000/- సంప్రదించండి : 62815 37475, 96525 98575. [P-1167019]

HOUSE FOR SALE

■ ఏలూరు శ్రీబాలాజీ హౌసింగ్ సొసైటి. పోలీస్ కాలని దగ్గరలోని Duplex Houses, North, West Facing, క్లియర్ టైటిల్‌తో అమ్మకంనకు కలవు. సంప్ర: 95535 11126 [P-938]

TO - LET

■ ఏలూరు ఆర్.ఆర్.పేట ఎదురుగా ఆంధ్ర డయాగ్నోస్టిక్స్ సెంటర్ కమర్షియల్ స్పెస్ మరియు 2BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. ఏలూరు తూర్పు వీధి ఎదురుగా ఏడుగొరిల సెంటర్ దగ్గరలో 2BHK ఫ్లాట్స్ అద్దెకు కలదు. సంప్ర: 99666 25349 [P-939]

Services

PEST CONTROL

■ వాసన లేని మరకలు పడని కెమికల్స్‌లతో చెదలు, బోదింకలు నివారించి 5సం॥ గ్యారంటీ ఇచ్చే సంస్థ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి. సంప్ర: 79815 33849, 94901 79238 [P-1167901]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2365]

Wanted

■ ఏలూరులో గణేష్ ట్రాన్స్‌పోర్ట్ నందు కమర్షియల్ వెహికల్స్ డ్రైవింగ్ చేయుటకు హెవీ లైసెన్సు కలిగిన అనుభవము ఉన్న డ్రైవర్స్ కావలెను. సంప్ర: 6301180458 [P-1167152]

■ ఏలూరు తంగెళ్ళమూడి ఏరియా ఇంటిలోనే ఉండి అన్ని పనులు చేయుటకు 30-45 సం॥లోపు ఆడ పనిమనిషి కావలెను. వసతి, భోజనం ఫ్రీ నెలకు జీతం. 12000/-సంప్ర:86863 67746 [P-1167160]

■ ప్రముఖ బ్యాంక్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (మంచి జీతం), 26 Days, Age: 45 to 55, ప్రదేశం: జంగారెడ్డిగూడెం, పాలకొల్లు, గణపవరం. సంప్ర: 94948 28689 [B-302]

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221332]

■ **Urgent Requirement** for Oman Waiter, House Keeping, Kitchen helper, Laundry, Captain, Hotel Accountant, Cashier (Hotel Experience Preferable) Cont: 8885455477 [YA-14907]

■ కష్టమైనా కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd.ఫోన్: 8919613984. [HA-367]

■ నిడదవోలు మండలం, శంకరాపురం, యర్నగూడెం రోడ్డు, తూ.గో.జిల్లా హృదయాలయం దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం 15000/- వార్డెన్ 12000/-, డ్రైవర్ 14000/- చిల్డ్రన్ టీచర్ 14000/-. వంట వారు 12000. సంప్రదించండి: 62817 04979, 94409 42148 [P-706]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు






బుట్టాయగూడెం: జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం కేఆర్‌పురం సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో సుమారు 450 వివిధ రకాల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అర్హులకు అందజేశారు. హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్‌ని మళ్లీ వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని బాలరాజు కోరారు. జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ ఉయికే బొజ్జి, పార్టీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, కొవ్వాసి నారాయణ, ఎంపీటీసీ గాలి దుర్గారావు, తహసీల్దార్ ఎస్ శారాశాంతి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ శ్రీహరి పాల్గొన్నారు.

సంక్షేమానికి శ్రమిస్తున్న సీఎం జగన్

చింతలపూడి: పేదల సంక్షేమానికి సీఎం జగన్ కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. స్థానిక పాత చింతలపూడిలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఆయన మాట్లాడారు. నగర పంచాయతీ కమిషనర్ ఎస్.రాంబాబు మాట్లాడుతూ పాతచింతలపూడిలో 272 మందికి ధ్రువపత్రాలను అందజేసినట్టు చెప్పారు. గ్రామస్తులు సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎలీజాకు వివిధ సమస్యలను వివరించారు. సచివాలయాల మండల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, పట్టణ కన్వీనర్ ఎస్ దుర్గారావు, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ కాంతారావు, ఏఎంసీ డైరెక్టర్ ఎం ఇమ్మానియేలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

చింతలపూడి: సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. యర్రంపల్లి సచివాలయం పరిధిలో 422 మందికి ధ్రువపత్రాలను ఎంపీపీ రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్‌లతో కలిసి జానకిరెడ్డి అందజేశారు. మండల ప్రత్యేక అధికారి రవికుమార్, సర్పంచ్ కొమ్ము ఆగ్నేసు, ఎంపీటీసీ అగ్నిపర్తి మేరమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం

ద్వారకాతిరుమల: జగనన్న సురక్షతో అర్హులకు న్యాయం చేస్తున్నట్టు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లిలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు కుల, ఆదాయ, ఇతర ధ్రువపత్రాలను అందజేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జి.కొత్తపల్లి సొసైటీ చైర్‌పర్సన్ చెలికాని సంజయ్, యాచమనేని నాగేశ్వరరావు, చెలికాని బుల్లియ్య, ఎంపీటీసీ పల్లపాటి ధర్మారావు, సచివాలయాల మండల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, బొండాడ వెంకన్నబాబు, బిరుదుగడ్డ చల్లారావు, దిర్శిపాం అన్నవరం, గుర్రాల లక్ష్మణ్, తహసీల్దార్ కె.సతీష్, ఎంపీడీఓ ఏవీ సుబ్బారాయన్ తదితరులున్నారు.

బయ్యనగూడెంలో..

కొయ్యలగూడెం: బయ్యనగూడెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం తహసీల్దార్ పాశం నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి హాజరయ్యారు. వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, సర్పంచ్ లింగిసెట్టి అనంతలక్ష్మిలతో కలిసి లబ్ధిదారులకు వివిధ ధ్రువ పత్రాలను అందజేశారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కంభంపాటి బుజ్జిబాబు, మెట్టా లక్ష్మీ ప్రసన్న, ఉద్దండం వసంతం, తోంట కృష్ణ, కారింకి కృష్ణ, ముసిరెడ్డి నాగార్జున, మద్దిపాటి శ్రీనివాస్, అనం సాయి, తదితరులు పాల్గొన్నారు.


కేఆర్‌పురంలో ధ్రువపత్రం అందిస్తున్న బాలరాజు


పాత చింతలపూడిలో ధ్రువపత్రం అందిస్తున్న ఎలీజా


సీహెచ్ పోతేపల్లిలో ధ్రువపత్రం అందిస్తున్న వెంకట్రావు

గ్రామాల్లో జగనన్న సురక్ష సభలు

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం కేతవరం, తిరుమలాపురం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. లబ్ధిదారులకు వివిధ ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ పథకాలు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్‌లు కనుపర్తి శ్రీనివాస్, వరదా వెంకట సత్యవతి, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, కోఆప్షన్ సభ్యుడు లాల్ అహ్మద్, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థశారధి, ఎంపీటీసీ వేముల రత్నకుమారి, పార్టీ నాయకులు రాజులపాటి అన్నవరం, కనపర్తి వేణు, కనపర్తి ధనకుమార్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజాసంక్షేమం

లింగపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ సాయిబాబు కోరారు. ధర్మాజీగూడెంలో ఆయన అర్హులకు ధ్రువపత్రాలను అందజేశారు. వైస్ ఎంపీపీ మట్టా సురేష్, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ మాట్లాడు తూ అర్హులందరికీ పథకాలు చేరాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. ఎంపీటీసీ మేకల రాజ్యలక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, పార్టీ నాయకులు కొత్తూరి రమేష్, నూతుల పాటి శ్రీను, చీదరాల ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి ఏవీ ఆర్ గంగాధరబాబు పాల్గొన్నారు.

అర్హుల ఇంటి వద్దే సేవలు

కామవరపుకోట: వీరిశెట్టిగూడెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అర్హులకు నేరుగా ఇంటి వద్దనే సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ డైరెక్టర్ పందు జగదీష్, ఎంపీటీసీ బొప్పన చైతన్యకుమార్, తడికలపూడి సొసైటీ చైర్మన్ గుర్రాల రవి, షేక్ మేరా సాహెబ్, డీఎల్‌డీఓ ఎం.రాజు, ఎంపీడీఓ కె.శ్రీదేవి, ఎంఈఓ డి.సుబ్బారావు, ఏఓ సి.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కట్కూరు పంచాయతీలో..

వేలేరుపాడు: కట్కూరు పంచాయతీ శివారు బోళ్లపల్లి ఎంపీపీ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కొక్కెర లక్ష్మణరావు, మండల ప్రత్యేక అధికారి, ఆర్డీఓ ఝాన్సీరాణి లబ్ధిదారులకు749 ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ వాళ్ల లక్ష్మీదేవి, జెడ్పీటీసీ గుజ్జారామలక్ష్మి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ మూర్తి, తాటికొమ్ము సర్పంచ్ కట్టి ఉదయ్‌కిరణ్, పార్టీ నాయకులు శ్రీనివాస్, కామినేని వెంకటేశ్వరరావు, కవులూరి సత్తిరాజు, ఆకుల రామారావు, ఆనంద్, బొజ్జి పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

టి.నరసాపురం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్‌బాబు అన్నారు. బొర్రంపాలెంలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఆయన పలు ధ్రువపత్రాలను అర్హులకు అందజేశారు. పీహెచ్‌సీని సందర్శించారు. హిందూ స్మశాన వాటికలో మొక్కలు నాటారు. పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు, మండల ప్రత్యేకాధికారి సూర్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ జీవీ సుబ్బారావు, ఎంపీడీఓ మంగాకుమారి, సర్పంచ్ కలపర్తి వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ కలపర్తి సుజాత, ఎంపీటీసీ-2 తోట శ్యామల, కొనకళ్ల సర్వేశ్వరరావు, పల్లా రమేష్, కలపర్తి మునేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించాలి

పోలవరం రూరల్: ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందాల్సిన అర్హులను గుర్తించాలని ఐటీడీఏ పీఓ, పోలవరం మండల ప్రత్యేకాధికారి జీవీవీ సత్యనారాయణ వలంటీర్లకు సూచించారు. పోలవరం మండలం కొత్తపట్టిసీమ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ మైగాపుల విజయదుర్గ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి ధ్రువ పత్రాలు, కౌలు రైతులకు కౌలు కార్డులను అందజేశారు. గ్రామంలో డ్రెయిన్లు నిర్మించాలని, ఇంటి స్థలాలు ఇవ్వాలని పలువురు అధికారులను కోరారు. తహసీల్దార్ బి.సుమతి, ఎంపీడీఓ జి.శ్రీను, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, పార్టీ మండలాధ్యక్షుడు బుగ్గామురళీకృష్ణ, ఎంపీటీసీ వలవల వరలక్ష్మి పాల్గొన్నారు.






















